విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోండి

విశాలాంధ్ర-పొన్నూరు : భవన నిర్మాణ కార్మికులను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌మోహన్ రెడ్డి విస్మరించారని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ అన్నారు. పొన్నూరు ఏఐటీయూసీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి గుంటూరు ఏడుకొండలు అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమ బోర్డు నుంచి రూ.1200 కోట్లను పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు బదిలీ చేసి కార్మికుల పొట్టకొట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడైనా భవననిర్మాణ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 26, 27, 28 తేదీలలో రాజమండ్రిలో జరుగు మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. 26వ తేదీన కార్మిక మహా ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాసభల గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు, మరియదాసు, ప్లంబర్ యూనియన్ అధ్యక్షుడు సుధీర్, అచ్చయ్య, పెద్దిరాజు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం లేకుండా చూడండి

విశాలాంధ్ర-తాడేపల్లి : కార్తీక మాసం ముగింపు సందర్భంగా కృష్ణా నదిలో పుణ్య స్నానం ఆచరించడానికి వచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యాన్ని గురి కాకూడదని నగర పాలక సంస్థ అధికారులతో ఎమ్మెల్యే ఆర్కే అన్నారు. మంగళవారం సీతానగరం ప్రాంతంలో నగరపాలక సంస్థ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి భక్తులు పుణ్యస్నానం ఆచరించే ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. కమిషనర్ యు.శారదా దేవి, డీఈ కృష్ణా రెడ్డి, వైసీపీ నాయకులు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి, డేవిడ్ రాజు తదితరులు ఉన్నారు.

పురస్కారం అందుకోవడం పూర్వజన్మ సుకృతం

విశాలాంధ్ర-గుంటూరు : డాక్టర్ హనుమంతరావు చారిటబుల్ ట్రస్ట్, సుగుణ సైన్స్ అకాడమీ, సీపీఎం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని గురవయ్య విద్యాసంస్థల ఆవరణలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవ పురస్కారం అవార్డు అందుకోవటం పూర్వజన్మ సుకృతమని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సిహెచ్ పవన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, బంధువులు, స్నేహితులు డాక్టర్ పవన్ కుమార్‌ను అభినందనలతో ముంచెత్తారు.

చర్చలు సఫలం

విశాలాంధ్ర-తాడికొండ : పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు అధికారులకు మధ్య మంగళవారం జరిగిన చర్చలు సఫలం అయ్యాయి. తమకు పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించాలని, హాజరు పట్టికను బహిరంగపరచాలని, విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ మూడు రోజులుగా పంచాయతీ కార్మికులు దీక్షలు చేస్తున్నారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలు తలెత్తడంతో వార్డ్ మెంబర్లు పంచాయతీ అధికారులు చర్చలకు ఆహ్వానించారు. పారిశుధ్య కార్మికుల పక్షాన ఏఐటీయూసీ రాజధాని ప్రాంత కార్యదర్శి జీవీ రాజు చర్చలలో పాల్గొన్నారు. ఇద్దరి మధ్య జరిగిన చర్చలు సఫలం కావడంతో దీక్షలు విరమించారు. బుధవారం నుంచి కార్మికులు విధుల్లోకి హాజరవుతారు.

మహనీయుడు ములాయాం సింగ్

విశాలాంధ్ర-గుంటూరు: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు ములాయాం సింగ్ యాదవ్ అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువ జన అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్ అన్నారు. సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక చుట్టుగుంటలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర బీసీ నాయకులు దాసరి శివకుమార్, మల్లె ఈశ్వర్ రావు, కోలా అశోక్, కొలూరి హనుమంత రావు, తురక శ్రీకాంత్, నక్కల నాగరాజు తదితరులు ఉన్నారు.

టీడీపీ కార్యకర్త నాగిశెట్టి మృతి

విశాలాంధ్ర-పొన్నూరు : కసుకర్రు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త నాగిశెట్టి సుబ్బారావు గసోమవారం అకాల మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పార్టీ నాయకులతో కసుకర్రు వెళ్లి నాగిశెట్టి సుబ్బారావు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. మరణానికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యుల్ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆంధ్రులు ఆరాధ్య గాయకుడు ఘంటసాల

విశాలాంధ్ర-పెదనంది పాడు: డిసెంబర్ 4వ తేదీ ఘంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ప్రవాసాంధ్రులు విదేశాలలో ఘంటసాల శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, తద్వారా ఆంధ్రుల ఆరాధ్య అమర గాయకుడు ఘంటసాలకు ఘనమైన నివాళులు అర్పించాలని అఖిల భారత ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పెదనందిపాడు పాత బస్టాండ్ వద్ద శతాబ్ది గాయకుడు ఘంటసాల శత జయంతి-అంతర్జాతీయ ఉత్సవాలు-2022 బ్యానర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఘంటసాల చైతన్య వేదిక పెదనందిపాడు కన్వీనర్ జూపూడి కోటేశ్వరరావు, ఎస్టియు నాయకుడు గేరా మోహన్ రావు, గారపాటి రమేష్, అన్నలదాసు విజేందర్ రావు, తమలపాకుల సాలోమోన్, షేక్ అల్లాబక్ష, జి.కోటయ్య పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీలో జాతీయ ఫార్మసీ వారోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో 61వ జాతీయ ఫార్మసీ వారోత్సవ వేడుకల ప్రారంభోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం వెల్లడించారు. ఈ సందర్భంగా ఫార్మా సూటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ వారు భారతదేశం ప్రపంచ దేశాలలో ఔషధశాల అనే నినాదానికి గల కారణాలను విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అలాగే హ్యూమానిటీస్ డిపార్ట్‌మెంట్ వారు ఆంగ్ల భాషపై ఉన్న పట్టును తెలుసుకోవడానికి వర్డ్ వెబ్, వర్డ్ సెర్చ్ అనే అంశంపై పోటీలు నిర్వహించారు. అదేవిధంగా బయోటెక్నాలజీ శాఖ వారు విద్యార్థుల జ్ఞాపకశక్తిని పరీక్షించడానికి మెమొరీ గేమ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు, వైస్ ప్రిన్సిపల్ కె.రవికుమార్, ఫార్మా-డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ కె.విజయభాస్కర్, జె.శివ జ్యోతి, డాక్టర్ పి.జవహర్ బాబు, బి.బ్రహ్మయ్య, జి.రామకృష్ణ, ఎనాలసిస్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి డాక్టర్ పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జంగాల అజయ్‌కుమార్‌కు సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక భారత్‌పేటలోని సేవా సదన్ కార్యాలయంలో కార్మిక నాయకులు, సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్‌ను మంగళవారం రాత్రి సేవా సదన్ కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సేవాసదన్ అధ్యక్షులు మిరియాల గోపికుమార్ మాట్లాడుతూ జంగాల అజయ్‌కుమార్ ఎన్నో దశాబ్దాలుగా కార్మికుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసి తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారని కొనియాడారు. జంగాల అజయ్‌కుమార్ మాట్లా డుతూ గత 15 సంవత్సరాల నుంచి సేవాసదన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమని అన్నారు. ప్రతి ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహణ, వేలాది పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం సంస్థ నిర్వాహకుల కృషి అని అన్నారు. జె.నరసింహారావు, మేడా హనుమంతరావు, గద్దె వెంకటరావు, ఇమడాబత్తుని రవీంద్రనాథ్, రాగం సదాశివరావు, ఇక్కుర్తి రాజారావు, రావుల రవి, దేగల వెంకటేశ్వరరావు, రామారావు, వీవీబీ ఆచారి, కె.శంకరరావు, వసంతపురం రాములు, నూతక్కి రమేష్ పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలి

విశాలాంధ్ర-తాడికొండ : పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రాజధాని గ్రామమైన తుళ్లూరులో టిడ్కో ఇళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని గత టీడీపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్లను నిర్మించిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్లను పూర్తి చేయలేకపోయిందన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అలసత్వం వహిస్తే తామే స్వయంగా గృహప్రవేశాలు చేస్తామని స్పష్టం చేశారు. డిసెంబర్ 5న అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, తాడికొండ ఏరియా కార్యదర్శి గుర్రంకొండ సత్యానందం, ఏఐటీయూసీ రాజధాని ప్రాంత కార్యదర్శి జీవీ రాజు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-పొన్నూరు: మండలంలోని దొప్పలపూడి గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో వరి, జొన్న, మొక్కజొన్న అపరాల పంటలపై ఆర్బీకేలో రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. పొన్నూరు ఏడీఏ సి.హెచ్ తిరుమల దేవి మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొనుటకు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, అలాగే రాబోయే రబీ కాలంలో జొన్న, మొక్కజొన్న విత్తనాలను రైతులు కొనుగోలు చేసేందుకు ఆర్బీకేలలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మండల ఏవో దేగల వెంకట్రామయ్య మాట్లాడుతూ అపరాలలో విత్తన మోతాదు, రకాల ఎంపిక, ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలో పంట నమోదు చేసుకున్న రైతులకు ధృవీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో వీఏఏ షేక్ షరీఫా, రైతులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-మేడికొండూరు : కష్టకాలంలో ఉన్నవారికి చేతనంత సహాయం చేసి క్రీస్తు ప్రేమను క్రియల్లో చూపటమే క్రీస్తు మార్గమని చిలకలూరిపేట బైబిల్ టెక్నాలజీ ఆఫ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.పత్యస్ కుమార్ అన్నారు. మండలంలోని డోకిపర్రు శాంతిపాలెంలో మంగళవారం ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ డైరెక్టర్ జయశాలి పీడీ సుందరరావు జన్మదిన వేడుక పురస్కరించుకొని, ఏఐటీసీ, క్రీస్తు సంఘం సంయుక్తంగా నిర్వహించిన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ పద్మాస్ కుమార్ చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీబీటీ వైస్ ప్రిన్సిపల్ బి.రంగారావు, చిలకలూరిపేట మండలం ఏఐటీసీ ప్రెసిడెంట్ పి.సురేష్, కార్యవర్గ సభ్యులు టి.రాణి, డేవిడ్ రాజు, కె.అశోక్, బి.ఇశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ సహకారంతో సెలూన్ చైర్ అందజేత

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో నాయీబ్రాహ్మణ సోదరుడు కుచ్చర్ల శ్రీనివాసరావు గ్రామం లో ఎన్నో సంవత్సరాలనుండి బార్బర్ షాప్ నిర్వహిస్తున్నారు. స్థానిక నాయకుల ద్వారా కుచ్చర్ల శ్రీనివాసరావు స్థితిగతులను తెలుసుకున్న నారా లోకేష్ వారి జీవనోపాదికి సాయంగా నిలిచేలా సెలూన్ చైర్ పంపి, టీడీపీ నాయకులచే అందజేయించారు. గ్రామంలో కులవృత్తినే జీవనోధారంగా గడుపుతున్న తమకు సెలూన్ చైర్‌లను అందజేసి తమ జీవనోపాది మెరుగుపడేలా చేసిన నారా లోకేష్‌కు ఈ సందర్భంగా కుచ్చర్ల శ్రీనివాసరావు ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల అశోక్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పట్టిల శ్రీనివాసరావు, తాడిబోయిన శ్రీనివాసరావు, చింతలపూడి గ్రామ సర్పంచ్ తాడిబోయిన రామకృష్ణ, బాలకృష్ణ, తాడిపోయిన అంజయ్య, తాడిపైన రామయ్య, ఇంటూరి. వెంకటేశ్వరరావు దానబోయినన .వెంకటనారాయణ, లోకేష్, కేసంనేని వాసు, పోలిశెట్టి శ్రీనివాసరావు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కె.రోశయ్య వర్ధంతి

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాలలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షులు చుండూరు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో సమైక్యాంధ్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యకు నివాళులర్పించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ 50 సంవత్సరాలు రాజకీయ సుదీర్ఘ చరిత్ర కలిగిన నాయకుడు రోశయ్య, ఆంధ్ర రాష్ట్రానికి అప్పులు లేకుండా 16 సార్లు బడ్జెట్ పెట్టిన ఘనత కలిగిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు. అదేవిధంగా తన రాజకీయ జీవితంలో ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా మచ్చలేని నాయకుడిగా వెలుగొందిన ఏకైక వ్యక్తి అని అన్నారు. అటువంటి నాయకులకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి స్మారకం కానీ ఆయన గుర్తుగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఆయన జన్మస్థలమైన వేమూరు గ్రామంలో స్మారకవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని కోరారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : పలు అనారోగ్య కారణాల వలన ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మంజూరైన రూ.6 లక్షల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళవారం తాడేపల్లి మున్సిపల్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు.

ఘనంగా 'డాక్టర్ షమాస్ పీసీఓఎస్ క్లినిక్' ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు : సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తాన ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గుంటూరువారితోట 7వ లైన్లో ఉన్న హోప్ విన్ హాస్పిటల్స్‌లో మొట్టమొదటిసారిగా అత్యాధునిక పద్ధతులతో కూడిన 'డాక్టర్ షమాస్ పీసీఓఎస్ క్లినిక్'ను ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తాఫా, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి, గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ షేక్ సజీలతో కలిసి ఘనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గుంటూరు ప్రజలకు డాక్టర్ షమాస్ పీసీఓఎస్ క్లినిక్ అందుబాటులోకి రావడం హర్షణీయమన్నారు. ప్రతి మహిళ కూడా పీసీఓఎస్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డాక్టర్ షమ సుల్తాన మాట్లాడుతూ మంగళవారం నుంచి డాక్టర్ షమాస్ పీసీఓఎస్ క్లినిక్ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉంటుందని చెప్పారు. సీనియర్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్ జన్మదిన వేడుకలు కూడా హాస్పిటల్ ప్రాంగణంలో ఘనంగా జరిపారు. పట్టణంలోని డాక్టర్లు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హోప్ విన్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ బషీరుద్దీన్, మేనేజర్ పి.నాగేశ్వరరావు, డాక్టర్ రాహుల్ రెడ్డి, శ్రావణి, సిబ్బంది ఉన్నారు.

ఉన్నత చదువులతో ఆదర్శంగా నిలవాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలిచి తల్లీ దండ్రుల ఆశయాలను నెరవేర్చాలని మార్నింగ్‌స్టార్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రెవ.డా.ఎం. బాలస్వామి ఆకాంక్షించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు 4వ సెమిస్టర్‌కు సంబంధించి డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సెప్టెంబర్‌లో నిర్వహించిన పరీక్షలలో మార్నింగ్‌స్టార్ కళాశాల విద్యార్థులు 75శాతం ఉత్తీర్ణత సాధించారని ఫాదర్ ఈ సందర్భంగా మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఇ.హరినాథరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వై.సునీల్‌కుమార్, అధ్యాప కులు జె.మిల్టన్ ప్రేమరాజు విద్యార్థులను అభినందించిన వారిలో ఉన్నారు.

అమీనాబాదులో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలోని అమీనాబాదు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పాల్గొని జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు మార్పుల శివరామి రెడ్డి, మున్నంగి సుధాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, సర్పంచ్ కొరివి చిన్నా, ఉప సర్పంచ్ కాశిం, ఎంపిటిసిలు గాంధిబుడే, అమర్లపూడి అనురాధ, సకిల లక్ష్మి, కొరివి ఆనంద్, విజయరాజు, పిచ్చిరెడ్డి, కృష్ణ, అమర్లపూడి రత్నం, ఇస్మాయేలు, మాబుల్లా, ఎంపిడివో దాసరి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు

విశాలాంధ్ర-తెనాలి : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్ది, ప్లాస్టిక్ వాడకం వలన వచ్చే జీవ సంబంధ వ్యాధులకు దూరంగా ఉండాలని మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ ఎం.గోపాలరావు తెలిపారు. పట్టణంలో ప్లాస్టిక్ తనిఖీలలో భాగంగా మంగళవారం స్థానిక గంగానమ్మపేట ఏరియాలో ఉన్న ప్లాస్టిక్ హోల్‌సేల్ దుకాణాలలో మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించి అపరాధరుసుం వసూలు చేశారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లలో విషరసాయనాలు ఉన్నందున వీటిని వాడటం వలన బుద్ధి మాంద్యత్వం ఏర్పడటంతో పాటు, క్యాన్సర్ సోకే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.హెచ్.నిర్మల, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏ.రామచంద్రరావు, మెప్మా సి.యం.యం.వి.మాధవరావు, మరియు శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

కళాకారులను సత్కరించడం అభినందనీయం

విశాలాంధ్ర-తెనాలి : శకపురుషుని శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పెమ్మసాని థియేటర్‌లో తెనాలి రామకృష్ణ చిత్రాన్ని ప్రదర్శించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు ఎన్టీఆర్ నటించిన చిత్రాలను ఉచితంగా ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో రోజుకొక కళాకారునికి సత్కారాల పండుగ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ కళాకారులు పసుపులేటి రామారావును టీడీపీ నాయకులు దివి సత్యనారాయణ, దొప్పలపూడి శ్యాం, బెల్లంకొండ రాము, గంటనపల్లి అంజలి, పల్నాటి నాగరాజు, యన్.గోపి సత్కరించారు. సత్కార గ్రహీత పసుపులేటి రామారావు మాట్లాడుతూ ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, పెమ్మసాని పోతురాజు, దేవరపల్లి భవాని, గుమ్మడి ప్రసాద్, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, దివి సత్యం, ఘంటసాల లక్ష్మణరావు, నల్లూరి శ్రీనివాస్, మందరపు శ్రావణ్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నేడు మహామంత్రి తిమ్మరుసు చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

టీడీపీని అధికారంలోకి తేవడమే ధ్యేయం

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పనిచేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. కార్యాలయంలో జగన్ రెడ్డి పాలనలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమ విధివిధానాలు తెలియజేయడానికి మంగళవారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్, మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య, గుంటూరు తూర్పు ఇంచార్జి నసీర్ అహ్మద్, గుంటూరు పశ్చిమ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు తెలుగుదేశం పార్టీకి చాలా కీలకమన్నారు. జగన్ మూడేళ్ళ పాలనలో ప్రతిఒక్కరూ ఇబ్బందులు పడి ఇదేం ఖర్మ అనుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు ముత్తినేని రాజేష్, ఎండీ హాఫీజ్, గింజుపల్లి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, భీమినేని వందనాదేవి, చిట్టాబత్తిన చిట్టిబాబు, మానుకొండ శివప్రసాద్, కంచర్ల శివరామయ్య, షేక్ లాల్ వజీర్, నిమ్మల శేషయ్య, నాయుడు ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడితే రౌడీ ముద్ర వేస్తారా..?

విశాలాంధ్ర-గుంటూరు : వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలతో, దాష్టీకాలతో ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతమని, వైసీపీ దురాగతాలను అడ్డుకుంటూ ప్రజల పక్షాన పోరాడేవారిని రౌడీలతో పోల్చుతారా అంటూ వైసీపీ నేతలపై గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మండిపడ్డారు. జనసేన పార్టీని రౌడీసేన అంటూ ముఖ్యమంత్రితో పాటూ వైసీపీ నేతలు వ్యాఖ్యానించటం వారిలో దాగున్న ఓటమి భయాన్ని తెలియయచేస్తుందన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.
ఫ్యాక్షనిజం, గుండాయిజం, ప్రజాధన దోపిడీ చరిత్ర కలిగి జైలు జీవితాలు సైతం అనుభవించినవాళ్లే ఇతరులను రౌడీలు అనటంపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ప్రస్తుత వైసీపీ బడా చోటా నేతల్లోనూ సాక్ష్యాత్తు ముఖ్యమంత్రితో పాటూ ఎంతోమంది శాసనసభ్యులపైనా అవినీతి, క్రిమినల్ కేసులు ఉన్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నేరాలు తాము చేసి వాటిని ఇతరులపై నెట్టడంలో వైసీపీ నేతలు సిద్ధహస్తులని దుయ్యబట్టారు. ప్రజా సమస్యలపై పోరాడేవాళ్లు రౌడిలైతే ప్రజాధనాన్ని దోచుకుంటూ ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేసిన వాళ్లని ఏమంటారో చెప్పాలన్నారు. ప్రజాదరణ కోల్పోయి రానున్న ఎన్నికల్లో ఓటమి కళ్లముందే కనిపిస్తుండటంతో వైసీపీ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. పరిపాలన చేతకాక ఇప్పటికే చరిత్రహీనులుగా మిగిలిపోయారని ప్రజలిచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ నేతలకు ఆళ్ళ హరి హితవుపలికారు.

ముప్పాళ్లకు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర-గుంటూరు : సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ల నాగేశ్వరరావు సతీసమేతంగా ఆస్ట్రేలియా వెళ్లుతున్న సందర్భంగా మంగళవారం ఆయన నివాసంలో కలిసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, నాయకులు పచ్చల సాంబశివరావు, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బీవీ చంద్రశేఖర్ రావు, సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకరరావు, సీనియర్ నాయకులు వెలువోలు సాంబశివరావు, జిల్లా ఆఫీసు కార్యదర్శి వి.రమణ తదితరులు అభినందనలు తెలియజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE :: GUNTUR

I.P. NO. 87/2022

Between :
Guntupalli Subba Rao, S/o. Guntupalli Uma Maheswara Rao, R/o. D. No. 15-6-81, Reddy Street, 1st lane, Old Guntur, Guntur. ...**Petitioner**

and

1)Karnati Chaitanya, S/o. Karnati Rami Reddy, R/o. D.No. 59-2-229, Redla Bazaar, 1st lane, Old Guntur, Guntur, 2) I. Madhavi, W/o. Not Known, R/o. Door No. 59-2-229, 1st lane, Redla Bazaar, Old Guntur, Guntur, 3) Donthireddy Ananthamma, W/o. Krishna Reddy, R/o. D.No. 59-2-215, Redla Bazaar, 1st lane, Old Guntur, Guntur, 4) I. Satyanarayana Reddy, S/o. Not Known, R/o. D. No. 59-2-226, Redla Bazaar, 1st lane, Old Guntur, Guntur, 5) Surasani Jagannadha Reddy, S/o. Not Known, R/o. D. No. 59-2-212, Kummari bazaar, 1st lane, Old Guntur, Guntur, 6)Surasani Srinivasa Reddy, S/o. Surasani Jagannadha Reddy, R/o. D.No. 59-2-212, Kummari bazaar, 1st lane, Old Guntur, Guntur, 7) Puli Krishna Murthy, W/o. Puli Venkateswara Reddy, R/o. D. No. 59-2-205, Kummari Bazaar, 1st lane, Old Guntur, Guntur, 8) Mettu Rajani, W/o. K.Srinivasa Reddy, R/o. Vinobha Nagar, 5th lane, Old Guntur, Guntur, 9)Karnati Chennamma, W/o. Not Known, R/o. Door No. 59-2-214/1, Redla Bazar, 1st Cross Road, Old Guntur, Guntur 10) Shaik Munnisa, D/o. Late Bashida & Shaik Munnaj, C/o. Tulasi House, Near Zenda Chettu, Near Bhaavi (Well), Old Guntur, Guntur, 11) Challa Padmavathi, W/o. Not Known, R/o. Nandivelugu Road, Pasupuleti Narasimha Rao Complex, 1st Floor, Guntur, 12) Karnati Guru Brahma reddy, S/o. Not Known, R/o. D. No. 59-4-737, Tamma Ranga Reddy Nagar, 1st lane, Old Guntur, Guntur, 13) Avula Siva Kumari, W/o. Avula Gali Reddy, R/o. Redla Bazaar, 1st lane, Old Guntur, Guntur, 14) Amara Bala Visweswara Rao, S/o. Not Known, R/o. Near Zenda Chettu, Old Guntur, Guntur, 15) T.Nagendra Rao, S/o. Not Known, Bits Show room @ Yuvaraj Bits, Near Murthy Fashions, Lalapet, Guntur, 16) Katta Sridhar, S/o. Not Known, R/o. Shree Bhumineni Apartment, 1st Floor, Rajendra Nagar, 1st lane, Gottipati Kalyana Mandapam Road, Guntur, 17)Katta Rama Devi, W/o. Katta Sridhar, R/o. Shree Bhumineni Apartment, 1st Floor, Rajendra Nagar, 1st lane, Gottipati Kalyana Mandapam Road, Guntur, 18) V.Rajeswari @ Raji, W/o. V.Madhu sudhan, R/o. D.No. 59-2-245, 1st lane, Redla Bazar, Old Guntur, Guntur, 19) Potu Rama Rao, S/o. Not Known, R/o. D.No. 59-2- 222, 1st lane, Redla Bazar, Old Guntur, Guntur, 20) Kanugula Samba Siva Rao, S/o. Not Known, R/o. D. No. 59-2- 226, 1st lane, Redla Bazar, Old Guntur, Guntur, 21) Phanidharapu Akkamma, W/o. Brahmaiah, R/o. D. No. 59-2-215, 1st lane, Redla Bazar, Old Guntur, Guntur, 22) Banavath Bala Raja Naik, S/o. Not Known, R/o. Near Vijaya Talkies, Kothapeta, Guntur, 23)Neelam Murali, S/o. Not Known, Pothuru Village, Guntur Rural Mandal, Guntur, 24) Shaik Ibrahim, S/o. Not Known, R/o. Jakir Hussain Nagar, 2nd lane, Old Guntur, Guntur, 25) Shaik Najarvali, S/o. Not Known, R/o. Jakir Hussain Nagar, 2nd lane, Old Guntur, Guntur, 26) Apparaju Nagesh, S/o. Not Known, C/o. Sai Lakshmi Tent House, Near Ranga Bomma Center, Kothapet, Guntur, 27) K.Talpasai, S/o. Not Known, R/o. Balaji Nagar, 8th lane, Near School, Guntur, 29) N.Indira, W/o. Sriramulu, R/o. D.No. 59-5-563, Tamma Ranga reddy Nagar, Guntur, 30) Aakula Kesamma, W/o. A.Krishna, R/o. Vinobha Nagar, 8th lane, Guntur, 31) Banavath Padma Kumari, W/o. Vasantha Rao Naik, R/o. Near Zenda Chettu, Old Guntur, Guntur, 32) Ghatta maneni Hymavathi, W/o. Srinivasa Rao, R/o. Navabharath Nagar, 2nd lane, Guntur, 33) Chirathangundla Samrajyam, W/o. Chinthanagundla Sriramulu Late, R/o. D.No. Nandivelugu Road, Near Mollamamba Temple, Guntur, 34) Bhumireddy Varalakshmi, W/o. M.Konda Reddy, R/o. Smasanam Road, Old Guntur, Guntur, 35) Nandipati Venkata Narayana @ Chinna babu, S/o. Not Known, R/o. Takkellapadu Post, Pedda Kakani Mandal, Guntur District, 36) Shaik Riyaz, S/o. Shaik Nagul Meera, R/o. Near Muslim College besides Road Right Side, Ponnuru Road, Guntur, 37) Murikinati Gangadhar Reddy, S/o. Not Known, R/o. Bapatla town & Mandal, Guntur District, 38) Bathula Samba Siva Rao, S/o. Not Known, R/o. Near New Ramulavari Temple, Makiraju vari street, Bommala Road, Guntur, 39)Mangalagiri Nageswara Rao, S/o. Not Known, R/o. Old Club Road, Kothapet, Guntur, 40) I. Phani Kumar, C/o. Apparaju Nagesh, Sai Lakshmi Tent House, Near Ranga Bomma, Donka Road, Kothapet, Guntur, 41) I. Krishna Chaitanya, C/o. Apparaju Nagesh, Sai Lakshmi Tent House, Near Ranga Bomma, Donka Road, Kothapet, Guntur, 42) Mukkala Sambi Reddy, S/o. Mukkala Venkateswara Reddy, R/o. Balaji Nagar, 5 lane, 4th Cross Road, Old Guntur, Guntur, 43) I. Adi Lakshmi, R/o D.No : 59-2-231, Redla Bazar, 1st line, Old Guntur, Guntur, 44) I. Usha, W/o. Srinivasa rao, R/o. 1st lane, 1st cross, Kummari Bazar, Old Guntur, Guntur, 45) G.Naga Bhushanam, S/o. G. Uma Maheswara Rao late, R/o. Srinagar, 4th lane, Guntur, 46) I. Basha, S/o. Not Known, R/o. Near Anjaneyulu killi shop, 2nd lane, Kummari Bazar, Nandivelugu Road, Guntur, 47) I. Garata Reddy, S/o. Not Known, R/o. Tamma raanga reddy Nagar, 3rd line, Old Guntur, Guntur, 48) Shaik Chisti, S/o. Not Known, R/o. Sampath Nagar, Guntur, 49) Javeed Hussain, S/o. Not Known, R/o. 2nd lane, Kummari Bazar, Guntur, 50) I. Sai, S/o. Not Known, R/o. 4th lane, Sai Pen Book shop, Arundelpet, Guntur, 51) Katham Malleswari, W/o. Sankara Rao Late, R/o. 2nd lane, Vinobha Nagar, 2nd lane, Guntur, 52) Nimmagadda Suresh, S/o. Not Known, R/o. Bandarupalli Post, Tadikonda Mandal, Guntur District, 53) Shaik Jabar, S/o. Not Known, R/o. Takkellapadu Post, Kakani Mandal, Guntur District, 54) Kalyanam Hari Hara Murthy, S/o. Not Known,R/o. Near Idea Hospital, Virat Sai Towers, Guntur, 55) Kalyanam Sireesha Devi, W/o. Not Known, R/o. Near Idea Hospital, Virat Sai Towers, Guntur, 56) Aakula Seetha Mahalakshmi, W/o. Not Known, R/o. 4th Floor, Virat Sai Towers, ID Hospital Beside Road, Amaravathi Road, Guntur, 57) Y.Seshamma, W/o. Bhaskar Reddy, R/o. Near Mani Hotel, Old Guntur, Guntur, 58) V. Sateesh, S/o. Y. Yohan, R/o. Vinobha Nagar, Guntur, 59) Parimi Narasimha Rao, S/o. Parimi Ramanaiah, R/o. RTC Colony, 2nd lane, Guntur, 60) Kotapati Venkateswarlu, S/o. Not Known, R/o. Battila Road, Near Janda Chettu, Opp. Kondamma Illu, Old Guntur, Guntur, 61) Shaik Khatumbhi, W/o. Saida (Late), R/o. Near Dodla Badi, Back side Nandivelugu Road, Old Guntur, Guntur, 62) Shaik Nadeer, S/o. Shaik Bajee, R/o. Ammaranga Reddy Nagar, 4th lane, Old Guntur, Guntur, 63) Shaik Khaja, S/o. Not Known, R/o. Vinabhi Nagar, 3rd line, Old Guntur, Guntur, 64) Karnati Lakshmi, W/o. Karnati Chaitanya, R/o. D.No. 59-2-229, Redla Bazar, 1st lane, Old Guntur, Guntur, 65) Pulivarthi Subhashini, W/o. Chirathanagandla Sriramulu Late, R/o. Nandivelugu Road, Opp. to Mollamamba Temple, Old Guntur, Guntur, 66)Shaik Mahaboob Basha, S/o. Not Known, C/o. Star Plastic Welding works, Pothuru vari thota, 3rd lane, Near Maseed, Guntur, 67) Official Receiver, District court complex, Guntur. ... **Respondents**

పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ ఈ నెంబరు ఐ.పి.ని దాఖలు చేయగా సదరు పిటీషన్ పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకొన వలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తంది. 25-11-2022కి వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉ॥గం॥10.30ని॥లకు పైకోర్టు వారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడును.(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 25-11-2022.

N.V. SWAMY, Advocate for Petitioner, Guntur. Cell: 9390766999

మహిళా డెయిరీ సహకార సంఘాలు ఏర్పాటు

విశాలాంధ్ర-శావల్యాపురం: తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసిన అమూల్ పాల సేకరణ కేంద్రాలను పటిష్టం చేసేందుకు 1964 కో-ఆపరే టివ్ చట్టం ప్రకారం ప్రభుత్వం మహిళా డెయిరీ సహకార సంఘాలుగా ఏర్పాటు చేస్తున్నట్లు అసిస్టెంట్ రిజిస్టర్ సురేంద్రబాబు అన్నారు. కనమర్లపూడి, శావల్యా పురం మహిళా డెయిరీ సహకార సంఘాల ఏర్పాట్లను మంగళవారం నిర్వహించారు. ఎంపీడీవో సీతారామయ్య మాట్లాడుతూ మొదటి విడతగా మండలంలోని మతుకుమల్లి, శానంపూడి, పిచికలపాలెం, కనమర్లపూడి, శావల్యాపురం, వేల్పూరు, గంటవారిపాలెం గ్రామాల లోని అమూల్ పాల సేకరణ కేంద్రాలను మహిళా డెయిరీ సహకార సంఘాలుగా మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ షేక్ జాన్ సైదులు, ఎంపీటీసీ పోతురాజు, ఏపీఎం వాసుబాబు, అసిస్టెంట్ మెంటార్ ఖాజా, సూపర్వైజర్ అబ్దుల్ బాషా, పంచాయతీ కార్యదర్శులు రవీంద్ర, అశోక్ చౌదరి, డిజిటల్ అసిస్టెంట్ వెంకట్రావు, సీసీ రమాదేవి, మహిళా పోలీస్ గౌశ్య పాల్గొన్నారు.

వైభవంగా వన సమారాధన

విశాలాంధ్ర-వినుకొండ: కొండమెట్ల వద్ద గల అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారి కార్యనిర్వాహక బాబా సేవకులు జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వన సమారాధన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. చిలకలూరిపేట వైసీపీ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు ముఖ్య అతిథిగా పాల్గొని నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. మక్కెన మాట్లాడుతూ ఇటువంటి మహత్తరమైన నరసింహస్వామి దేవాలయంలో నిత్య అన్నదానం ఎనిమిదేళ్లుగా నిర్వహిస్తూ ఎనిమిదవ వార్షిక మహోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఈ భారీ అన్నదానం కార్యక్రమం నిర్వాహకులు దేవస్థాన కమిటీని అభినందించారు. పట్టణ సీఐ అశోక్ బాబు, రూరల్ సీఐ ఎస్.రమేష్ బాబు, కమిషనర్ బి.శ్రీనివాసులు, ప్రత్యేకంగా పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. దేవస్థాన ప్రత్యేక బృందం నరసింహం, వెంకటేశ్వర్లు, రాము, మహిళ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గంలోని బోడి శంభుని వారి పాలెం గ్రామానికి చెందిన కీ.శే. యలవర్తి వీరాంజనేయులు జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించి, రూ.5వేలు విలువ కలిగిన క్యారియర్ను ఆశ్రమానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గుమ్మడి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యలవర్తి గోవిందరాజులు, అంజమ్మ, మాదాల హనుమంతరావు చిరుమామిళ్ల అంజిబాబు, రామాంజమ్మ, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష బిల్వార్చన

విశాలాంధ్ర - నకరికల్లు : మండలంలోని నర్సింగ పాడులో వేంచేసి యున్న శ్రీగంగా అన్నపూర్ణ సమేత మరకతలింగ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 21నుంచి 25వ తేదీ వరకు లక్ష బిల్వార్చన కార్యక్రమాలు జరుగుతున్నాయి. మంగళవారం మాస శివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకొని ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ఆలయ ధర్మకర్త పమిడిమర్రి శ్రీనివాసులు పర్యవేక్షించారు.

వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా వెంకట్రావు

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం వీఆర్వోల అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. వీఆర్వోల సంఘం అధ్యక్షునిగా గుండ్లపాడు వీఆర్వో వెంకట్రావు, ఉపాధ్యక్షుడిగా గోసుల శ్రీనివాసరావు, సెక్రటరీగా బూసి మల్లికార్జున రెడ్డి, ట్రెజరర్గా సీహెచ్ అనితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ వీఆర్వో సమస్యలపై పోరాడుతామన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తుకారం రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ముప్పాళ్లకు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర-వినుకొండ : సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ల నాగేశ్వర రావు ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్, వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, సీపీఐ నాయకులు ఎ.పవన్ కుమార్, సాంబశివరావు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

రాష్ట్ర అభివృద్ధే జగన్ లక్ష్యం: పిన్నెల్లి

విశాలాంధ్ర-వెల్దుర్తి: రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని మాచర్ల శాసన సభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సిరిగిరిపాడు గ్రామంలో జరిగిన గడపగడప కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీకే దక్కుతుందని అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, భవిష్యత్తులో ప్రజలకు చేరువ అయ్యేందుకు ముఖ్యమంత్రి తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. రానున్న రోజులలో ప్రజలందరూ వైసీపీకి అండదండ లుగా ఉండాలని కోరారు. ఆయన వెంట నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడురూరల్: అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకున్న పేదల పాలిట ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. పాటిబండ్ల గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించిన ఎమ్మెల్యే నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన 46 మంది పేదలకు రూ.38.13 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యకమంలో జిల్లా వైసిపి కార్యదర్శి ఈద సాంబి రెడ్డి, యంపిపి బేలం కోండ మీరయ్య, చాంద్భాషా, ఇన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామచంద్రారావు

విశాలాంధ్ర-మాచర్ల: ఏపీ బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాలెబోయిన రామచంద్రారావు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం జిల్లా అధ్యక్షులు ఓర్సు బాల వీరస్వామి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలి పారు. బీసీలంతా ఐక్యంగా సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో పర్యటించి బీసీల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. త్వరలో గ్రామస్థాయిలో నూతన కమిటీలు ఏర్పాటు చేసేందుకు అందరు నాయకులతో సమన్వయంగా కలిసి పనిచేస్తానన్నారు.

స్వచ్ఛ సంకల్పానికి తోడ్పడాలి: ఎంపీపీ

విశాలాంధ్ర-దుర్గి : ప్రతి ఒక్కరూ తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించి స్వచ్ఛ సంకల్పానికి తోడ్పాలని ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్ కోరారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐటీసీ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన గ్రామ సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులకు, పంచాయతీ కార్యదర్శులకు వికేంద్రీకృత గ్రామీణ ఘన వ్యర్థాల నిర్వహణపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐటీసీ సంస్థ మన ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడానికి వస్తే అధికారులు రాకపోవడం చాలా బాధాకరం, అధికారులు నిద్రవీడి స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని సూచించారు. సంస్థ గుంటూరు జిల్లా కో-ఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరావు, జిల్లా రిసోర్స్పర్సన్ బొల్లయ్య మాట్లాడుతూ గతంలో మానవుని ఆయుష్షు వంద సంవత్సరాలు ఉండేదని, కలుషితాల వలన రోగాల బారిన పడి ప్రస్తుతం మన ప్రాణాలు యాభై, అరవై ఏండ్లకే ముగిస్తుందని అన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రతకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ శ్రీలక్ష్మీ, ఏపీఎం లక్ష్మీ నారాయణ, శివప్రసాద్, ఏఈ వెలుగొండారెడ్డి, ఏసోబు, సురేంద్ర కుమార్, యానిమేటర్స్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలు విజయవంతం చేయాలి..

విశాలాంధ్ర-మాచర్ల : ఈ నెల 26 నుంచి మూడు రోజులపాటు రాజమండ్రిలో జరగనున్న బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ 7వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఎండి భాషా కోరారు. మంగళవారం స్థానిక సీపీఐ, కొమెరా వీరాస్వామి భవనంలో జరిగిన ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘ నాయకుల సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. భాషా మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా పోరాడినప్పుడే హక్కులను సాధించుకోవచ్చునన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కార్మికుల సంక్షేమం కరువైందన్నారు. కార్మిక, యువత ఉపాధికి కొత్త పరిశ్రమలు స్థాపించకపోగా ఉన్న పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం దుర్మార్గం అన్నారు. ఇసుక కొరతతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డును పడ్డారన్నారు. ప్రధాని మోదీ, సీఎం జగన్మోహన్ రెడ్డిలకు కనువిప్పు కలిగేలా కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు భారీఎత్తున మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం మహాసభల గోడప్రతులను ఆవిష్కరించారు. సమావేశంలో పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు గాజుల చెన్నయ్య, సీపీఐ టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విష్ణుములకల అప్పారావు, చల్లా నాగేశ్వరరావు, దాసి శ్రీనివాసరావు, మంచికల్లు శ్రీను, ఉప్పుతోళ్ళ దుర్గారావు, అంజి, కొమెరా పెద శ్రీను, బత్తుల కోటేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వర్లు, మాచర్ల బాబు, షేక్ రంజాన్, ఉప్పుతోళ్ళ పుల్లారావు, యేసు, వెంకన్న, వెంకట్రావు, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల్లో శావల్యాపురానికి మూడో స్థానం

విశాలాంధ్ర-శావల్యాపురం: ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులను సమర్థవంతంగా నిర్వహించడంతో జిల్లాలోనే శావల్యాపురం మండలానికి మూడో స్థానం లభించినట్లు ఎంఈవో మద్దిగుంట్ల సాంబశివరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మండల రిసోర్స్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 22 పాఠశాలలను రెండవ విడత నాడు-నేడు పనులకు ప్రభుత్వం ఎంపిక చేసి, అందుకు గాను రూ.4కోట్లు నిధులను కేటాయించిందని తెలిపారు. మొదటి విడత రివాల్వింగ్ ఫండ్ రూ.1.18కోట్లు మంజూరు చేయగా ఇప్పటివరకు రూ.1.08కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

పేద విద్యార్థి చదువుకు సీపీఐ సహాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు చదువుకునేందుకు ఆర్థిక సమస్యలు అడ్డంకం కాకూడదనే ఉద్దేశంతో పేద విద్యార్థికి సీపీఐ పాఠశాల ఫీజులు చెల్లిస్తుందని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ తెలిపారు. మంగళవారం చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన సీపీఐ సభ్యులు బొంతా ఏసోబు పెద్ద కుమారుడు బొంతా సాగర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో పాఠశాల ఫీజు కట్టలేకపోయాడు. సమాచారం తెలుసుకున్న సీపీఐ నాయకులు విద్యార్థి చెల్లించవలసిన రూ.10 వేలు ఫీజును ప్రిన్సిపాల్ శ్రీకాంత్కు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ సీపీఐ కార్యదర్శి పేలూరి రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, నాయకులు నాయుడు శివకుమార్, బొంత భగత్ సింగ్, విద్యార్థి తండ్రి బొంతా ఏసోబు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు కోరారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ సమావేశం మంగళవారం పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో జరిగింది. శీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం డీఏ, ప్రావిడెంట్ ఫండ్ లోన్, రిటైర్మెంట్, సరండర్ లీవ్ బకాయిలు గత సంవత్సర కాలంగా పెండింగ్లో పెట్టడం తగదన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉండాలని, ఉద్యోగులే ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా పనిచేస్తారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్ జామీర్ బాషా, అంకమ్మరావు, ఏడుకొండలు, వెంకటస్వామి, రామాంజనేయులు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గిలోని కస్తూరి భా గాంధీ గిరిజన బాలికల విద్యాలయంలో జూనియర్ కాలేజీ ఎనిమిది నూతన గదుల నిర్మాణాలకు నాడు-నేడు ఫేజ్-2 క్రింద రూ.1.04 కోట్లు మంజూరయ్యాయి. దీనిలో భాగంగా తరగతి గదుల నిర్మాణాలకు యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద, ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్ మంగళవారం భూమిపూజ చేశారు. ఎంపీటీసీ కటకం గోపాల్, యకటీల బుచ్చిబాబు, టి.వెంకటేశ్వర్లు, పీఎంసీ ఛైర్మన్ బాణావత్తు మోతీలాల్ నాయక్, పాఠశాల స్పెషలాఫీసర్ వేల్పుల దానమ్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వాసు, అమరయ్య, ఏపీఎం లక్ష్మీనారాయణ, పి.మల్లికార్జునరావు, సీఆర్ పి.కిశోర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పల్నాటి వీరారాధన ఉత్సవాలు

విశాలాంధ్ర-కారంపూడి: పలనాటి వీరారాధన ఉత్సవాలు బుధవారం ప్రారంభమవుతున్నట్లు పలనాటి వీర్ల పీఠాధిపతి తరుణ్చెన్నకేశవ మంగళవారం తెలిపారు. ఎంతో దశాబ్దాల చరిత్ర కలిగిన వీరుల తిరుణాళ్లను వైభవంగా జరుపుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ తిరుణాళ్ల 5 రోజుల పాటు జరుగుతుందన్నారు. పల్నాటి యుద్ధంలో మరణించిన వీరుల వారసులు వారి పూర్వీకులకు పూజలు నిర్వహిస్తుంటారు. ఆనాడు జరిగిన యుద్ధంలో వీరులు వాడిన ఆయుధాలను పూజిస్తారని ఆయన తెలిపారు.

వైభవంగా స్వర్ణోత్సవ కల్యాణ వేడుకలు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్: పెద్దకూరపాడులో నాగమల్లేశ్వర స్వామి, సీతారామస్వామి కార్తికేయ శమి వృక్ష 50వ సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు మూడు రోజుల నుండి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. లక్ష బిల్వర్చనలు, మహా రుద్రాభిషేకాలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మిక గురువులు కళ్యాణ వ్యాఖ్యాత జ్యోతి శ్రీ విశారద శనగవరపు రామ్మోహనశర్మచే సత్సంగం ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొని కార్తికేయ నాగమల్లేశ్వర స్వామికి కృపకు పాత్రులు అయ్యారు.

వైభవంగా స్వామి కల్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-శావల్యాపురం : కార్తీక మాసం మాసశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని కారుమంచి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబా సమేత చెన్న మల్లేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆలయ ధర్మకర్త కల్లూరి రాఘవయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఓట్ల సుబ్బారావు, చుండూరి బోసు, సొసైటీ ఛైర్మన్ బొల్లా శివ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలకే సంచార పశు వైద్యశాలలు

విశాలాంధ్ర-ఈపూరు : ఆసుపత్రికి రాలేని స్థితిలో ఉండే గ్రామీణ ప్రాంత పశువులకు సైతం మెరుగైన వైద్య సేవందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సంచార పశు వైద్యశాలలను అందుబాటులోకి తెచ్చిందని ముప్పాళ్ళ పశువైద్యాధికారిని సునీత అన్నారు. మండలంలోని బొమ్మరాజుపల్లిలో పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ రాజన్న పశువైద్యం-ఏడాదికి ఒక దూడ పథకం కింద పాడి రైతులు ప్రయోజనం పొందవచ్చన్నారు. పశువుల్లో ఉత్పాదకత సామర్థ్యం పెంచడం ఈ పథకం లక్ష్యమన్నారు. ఇందుకోసం పశవుల సర్వే నిర్వహించి పశువిజ్ఞాన బడి ద్వారా రైతులకు అవగాహన కల్పించడమే కాకుండా పాల ఉత్పత్తిని పెంచే ప్రణాళిక చేపట్టామన్నారు. రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతున్నదని దీనితో పశువుల్లో పలు రకాల వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పాకలోకి గాలి, వెలుతురు సరిగ్గా వచ్చే విధంగా చూడాలన్నారు. వాతావరణం అనుకూలంగా లేనప్పుడు జీవాలను బయటకు వదలకూడదన్నారు. వ్యాధులు సోకినప్పుడు పశువైద్యాధికారులను సంప్రదించాలని, గొర్రెల్లో షీప్ఫాక్స్ వచ్చే ప్రమాదం ఉందని, ఈ వ్యాధి సోకిన జీవాలకు చర్మంపై దద్దురులు వస్తాయన్నారు. పెంపకందారులు ముందు జాగ్రత్తగా షీప్ ఫాక్స్ వాక్సిన్ వేయించుకోవాలన్నారు. అలాగే పశువులు, గొర్రెలు, మేకలు అకస్మాత్తుగా ఇబ్బందులకు గురైనప్పుడు 1962 నెంబర్కు కాల్ సెంటర్కు ఫోన్ చేసి ఉచిత పశువుల అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా రక్షణలో పోలీస్ శాఖ: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : ప్రాణాలను పణంగా పెట్టి ఆపదలో ఉన్న ప్రజలను రక్షించేందుకు పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఎస్పీ వకుల్జిందాల్ తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా వేటపాలెం మండలం రామాపురం సీబ్రీజ్ రిసార్టు సమీపంలో సముద్రంలో గుంటూరు సంపత్నగర్కు చెందిన కొల్లిపర అనీల్ ఇరువురు కుమార్తెలు భువన, రిషతలు నీటిలో గల్లంతవుతుండగా అక్కడే విధులు నిర్వహిస్తున్న దార్ల పవన్కుమార్, మోపిదేవి వెంకటేశ్వరు ఇరువురి బాలికలను ప్రాణాలకు తెగించి కాపాడినట్లు తెలిపారు. ప్రాథమిక వైద్యసేవలు అందించి ప్రాణాలు సైతం లెక్కజేయకుండా వారి ప్రాణాలు కాపాడిన పవన్ కుమార్, వెంకటేశ్వర్లులను, కొత్తపట్నం మెరైన్ సీఐ కె.శ్రీనివాసరావును ఎస్పీ వకుల్జిందాల్ అభినందించి సత్కరించారు.

నిబంధనలతో ధాన్యం కొనాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలుపై అధికారులు, రైస్ మిల్లర్లతో మంగళవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలుపై రూపొందించిన పోస్టర్లు ఫ్లెక్సీలను విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎవరైనా తప్పుచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన పంటలకు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింద న్నారు. డిసెంబరు మొదటి వారం నుంచి రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలును ప్రారంభించాలని క్రమపద్ధతిలో ప్రక్రియ చేపట్టడానికి అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. జిల్లాలో సుమారుగా 5.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు ఉత్పత్తి చేస్తున్నారన్నారు. జిల్లాలో 89 రైస్ మిల్లులు ఉండగా, 79 మిల్లులు ద్వారా మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నాయన్నారు. సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరుగాలం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి ఆర్థిక చేయూత నివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 23 నుంచి సంబంధిత సిబ్బందికి శిక్షణలు ఇస్తామన్నారు. ధాన్యం కొనుగోలు తదుపరి రవాణా కోసం వాహనాలు గుర్తించామని, హమాలీలను సిద్ధం చేశామన్నారు. అనంతరం రైస్ మిల్లర్ల అసోసియేషన్ కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు, తదితరులు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎమ్ శ్రీలక్ష్మి, పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఓ బానిస సేన: అంబటి

విశాలాంధ్ర-గుంటూరు : జనసేన పార్టీ ఒక బానిస సేన, రౌడీసేన పార్టీ అని మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. మంగళవారం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తాఫా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక 420 అని ఎద్దేవా చేశారు. ఎంతమంది కలిసి వచ్చినా వైఎస్ జగన్ను ఏమీ చేయలేరన్నారు. జగన్ జన్మదినం (డిసెంబర్ 21) పురస్కరించుకుని రాష్ట్ర స్థాయిలో నెల రోజుల పాటు 'జగనన్న బ్రహ్మోత్సవ సాంస్కృతిక సంబాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముస్తాఫా, నగర డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, వైసీపీ నాయకులు కర్నుమ, శ్రీనివాస రెడ్డి, కార్పొరేటర్లు అంబేద్కర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి జాతీయ మహాసభలు

పోస్టర్ ఆవిష్కరించిన ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - బాపట్ల : రాజమండ్రిలో ఈ నెల 26 నుంచి 28 వరకు భవన నిర్మాణ కార్మిక సంఘం 7వ జాతీయ మహాసభలు జరగున్నాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా తెలిపారు. బాపట్లలో శనివారం గోడప్రతులను ఆవిష్కరించి ప్రధాన వీధుల్లో గోడలపై అంటించారు. ఈ సందర్భంగా కరిముల్లా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కార్మికులను చిన్నచూపు చూస్తు కొత్త విధానాలతో ఇబ్బందులను గురిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పేరుతో కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న 11 రకాల సౌకర్యాలను ఎత్తివేసి దాదాపు రూ.120 కోట్లను దోచుకుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చంద్రన్న భీమాకు వాడుకుని మోసం చేస్తే జగన్ అదే దారిలో కార్మికుల సొమ్మును అప్పనంగా ఆరగిస్తూ నోట్లో మట్టికొడుతున్నారని విమర్శించారు. భవన నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెంచి ఇసుక కొరతతో కార్మిలకు ఉపాధి లేకుండా రోడ్డున పడేలా చేశారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై అవలంభిస్తున్న తీరును ఎండగట్టేందుకు జాతీయ మహాసభలు వేదిక కానుందని తెలిపారు. ఏఐటీయూసీ నాయకులు సన్నమూరి శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జేబీ శ్రీధర్, నాగభూషణచారి, డి.శ్రీనివాసరావు, పిట్టు కాసులరెడ్డి తదితరులున్నారు.

సత్యసాయి శత జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను మండల కేంద్ర మైన భట్టిప్రోలులో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గత వంద రోజులుగా జరుగుతున్న ఉత్స వాలు మంగళవారంతో ముగిశాయి. శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 100 భజన బృందాలతో సంకీర్తనలను ఆలపించారు. శ్రీ సత్యసాయి బాబా భజన మండలి కన్వీనర్ మానేపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో సత్యసాయి బాబా చిత్రపటా లతో బాబా నామస్మరణ గావిస్తూ గ్రామ పురవీధు లలో నగర సంకీర్తనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాల వికాస్ కన్వీనర్ వేములపల్లి వెంక టేశ్వరరావు, పెదలంక సమితి కన్వీనర్ వేములపల్లి బసవ పూర్ణయ్య, మానేపల్లి సాయిగణేష్, శశికళ, దుర్గామహి, తూనుగుంట్ల శ్రీధర్, నాగమణి, దివి శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెసర్లంకలో క్రీడాపోటీలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : సిఎం కప్ నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలను మండలంలోని పెసర్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఎంపిపి డి.లలితకుమారి, జడ్పిటిసి సభ్యురాలు టి.ఉదయ భాస్కరి ప్రారంభించారు. కబడ్డీ, వాలీబాల్, మెన్, ఉమెన్స్ సెలక్షన్లలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు పోటాపోటీగా క్రీడల్లో పాల్గొన్నారు. సర్పంచ్ వేములపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ నన్నెపాముల చంటి, హెచ్ఎం మహబూబ్ భాషా, డిఎస్డిఓ పాల్ కుమార్, బాపట్ల జిల్లా కబడ్డీ కోచ్ శైలజ పాల్గొన్నారు.

సమాజాభివృద్ధి సైన్స్తోనే సాధ్యం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : సమాజాభివృద్ధి సైన్స్తోనే సాధ్యపడుతుందని మండల విద్యాశాఖాధికారి పి.లాజర్ అన్నారు. స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల స్థాయిలో సైన్సు ఎగ్జిబిషన్ను నిర్వహించారు. ధ్వనిశక్తి రూపం, వర్ష మాపకం, క్రోమోటోగ్రఫీ, పైథాగరస్ నిరూపణ, విద్యుత్ ప్రాజెక్టులు, అగ్నిపర్వతం మొదలగు విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను తిలకించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సైన్స్ ఉపాధ్యాయులు కోటేశ్వరమ్మ, సిహెచ్. ఉమామహేశ్వరరావు, మురళీధరరావు, సుబ్బా రావు, బాలకోటేశ్వరరావు, విద్యార్థులను ఎంఈఓ లాజర్, కరస్పాండెంట్ పి. మల్లికార్జునరావు, ప్రధానోపాధ్యాయులు సి.రామకోటేశ్వరరావు తదితరులు అభినందించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన LICHFL వారి సూచనలపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, గుంటూరుజిల్లా, పెదకాకాని (మం&గ్రా) కాపురస్తులు వాడకొప్పుల వెంకటేశ్వరరావు గారి కుమారుడు నవీన్ కృష్ణ గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తనఖాగా చూపించి నాక్లయింటును ఋణము కొరకు అభ్యర్థించుచున్నారు. షెడ్యూలు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం.2420/1997, Dt.16-10-1997, వాడకొప్పుల శివ సామ్రాజ్యము దస్తావేజు కనిపించలేదని, పోయినదని చెప్పి యున్నారు. సదరు దస్తావేజుకు సంబంధించిన ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన హక్కులు గానీ, తనఖాలు గానీ, అగ్రిమెంట్లుగానీ, సెక్యూరిటీలుగానీ మరే విధమైన అభ్యంతరములు ఉన్నయెడల ఈప్రకటన తేదీ నుండి 15 రోజులలోగా తగిన ఆధారాలతో వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. గడువు లోగా ఎటువంటి వ్రాతపూర్వక అభ్యంతరములు రానియెడల సదరు ఆస్తి నిష్పేచిత ఆస్తిగా భావించి నాక్లయింటు ఋణమును మంజూరు చేయగలరు. గడువు అనంతరమువచ్చు అభ్యంతరములు నాక్లయింటును బంధింపజాలవు. షెడ్యూలు: గుంటూరు డి॥, పెదకాకాని సబ్.డి॥, పెదకాకాని గ్రామం తాలూకు దస్తావేజు దాఖలా డి.నెం.879రు య.2- 74 సెంట్లున్నూ, డి.నెం.880/1లో య.2-01సెంట్లున్నూ వెరశి ఏక ఖండంగా వున్న య. 4-75సెంట్లు మింజుమలె రీ-సర్వే దాఖలా పెదకాకాని గ్రామ డి.నెం.880-1రు య.2-01 సెంట్లు చ.గ. 281.3/4లు, అసిస్మెంట్ నెం.5646, డోర్.నెం. 2-46 గల స్థలము అందలి ఆర్.సి.సి. దాబా ఇంటికి హద్దులు. తూర్పు: అత్మకూరి మాల కొండయ్య గారి స్థలం హద్దు అ. 34-06లు, దక్షిణం: బూరగ రత్తమ్మ వగైరాల జాయింటు గల్లీ బజారు, అ. 76-03లు, పడమర: పంచాయితీ బజారు హద్దు, అ. 33-09లు, ఉత్తరం: అ. 12లు వెడల్పుగల జాయింటు బజారు హద్దు, అ.71-06లు.

చాగంటి రఘురామిరెడ్డి
LICHFL Panel Advocate & Notary
7/4, అరండల్పేట, గుంటూరు.
సెల్: 984836505

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన పల్నాడు జిల్లా, సత్తెనపల్లి (మం), గుడిపూడి గ్రామ కాపురస్తురాలైన షేక్ చిన్న సైదా గారి భార్య సజీమా గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు ది.30-10-2022న లోను తీసుకొను నిమిత్తము తన ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన రిజిష్టరు విక్రయ దస్తావేజు నెం : 456/2003 మరియు ఒరిజినల్ తనఖా దస్తావేజు నెం :3691/2015 మరియు ఇతర దస్తావేజులు తీసుకొని అరండల్ పేటలో జిరాక్స్ నిమిత్తము తీసుకెళ్ళుచుండగా దారిలో పడిపోయినవి. కావున సదరు పై తెలిపిన దస్తావేజులు ఎవరికైననూ దొరికిన యెడల ఈ క్రింది అడ్రసు నందు సంప్రదించగలరు. అట్లు కాక, సదరు దస్తావేజును ఉపయోగించి ఎవరైననూ ఎట్టి అన్యాక్రాంతములైనను చేసిన యెడల అట్టి అన్యాక్రాంతములు నా క్లయింటును బంధింపజాలవు మరియు సదరు వ్యక్తులు నా క్లయింటు తీసుకొనబోవు చట్టపరమైన చర్యలకు భాద్యులగుదురని తెలియజేయడమైనది.

గోవిందు సుధామాధురి, అడ్వకేట్
ఫ్లాట్ నెం :201, హనుమాన్హైట్స్
అమరావతి రోడ్డు, గుంటూరు
సెల్ : 9440260307

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలయజేయునది ఏమనగా ది.25-11-2022 శుక్రవారం మ॥ 3 గం॥లకు మంగళగిరి బ్రాంచి నందు 101.00గ్రాములు కుదవ పెట్టిన పాత బంగారు నగలు మా మంగళగిరి బ్రాంచ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయినందున, వారందరికి మా వేలం పాట ప్రకటనలు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగినది. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి.ప్రూఫ్ వెంటతీసుకుని రావలెను. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై నిబంధనల కొరకు దయచేసి మా ఆఫీసు నందు సంప్రదించగలరు.

అరుణా ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 07-547, గుంటూరు రోడ్డు,
మంగళగిరి-522503, గుంటూరు జిల్లా.
సెల్: 88851 22355

పాస్పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, కొరిటెపాడు, రామన్నపేట 1/5వ లైను, డోరు నెం.24-10-457రు కాపురస్తులు ముద్దన హరిబాబు గారి కుమారుడు ముద్దన వెంకట శివరామ ప్రసాద్ (సెల్ : 95 33338989) అను నేను నా పేరిట గల పాస్పోర్ట్ నెం. H2073180 ఒరిజినల్ను ది.15-11-2022న గుంటూరు సిటీ, నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద గల మార్కెట్ ఏరియా నందు పోగొట్టుకున్నాను. ఎవరికైనా నదరు పాస్పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

చిలకలూరిపేట పురపాలక సంఘం

ROC.No : 370/Works/2022/E1 — Date : 22.11.2022

e-PROCUREMENT NOTICE

I)
1. Number of Works : 13 (Short Tender & Recall)
2. Estimate Contract Value : Rs. 1,29,78,876/-
3. Name of Work : Construction of Roads, Drains & Culverts at Various palces in Chilakauripet Municipality Under GGMP 15th FC& General Funds.
4. Bid Document downloaded Start date : 22.11.2022 11.00AM
5. Bid Document downloaded End date : 29.11.2022 04.00 PM.
6. Bid Submission Closing date :29.11.2022 04.30 PM.

II)
1. Number of Works : 4 (New)
2. Estimate Contract Value : Rs. 31,32,961/-.
3. Name of Work : Construction of Roads, Drains at Various palces in Chilakauripet Municipality Under GGMP 15th FC& General Funds.
4. Bid Document downloaded Start date : 22.11.2022 11.00AM
5. Bid Document downloaded End date : 06.12.2022 04.00 PM.
6. Bid Submission Closing date : 06.12.2022 04.30 PM.
7. Name and Address of the Office : Sri Ch.Govinda Rao, Commissioner, Chilakaluripet Municipality, Chilakaluripet, Ph : 08647- 253994,9849907247

For other details visit https:\tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్..... స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్..... స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner
Chilakaluripet Municipality